క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠ పూజలు



కలశ స్థాపన, నవగ్రహ పూజలు నిర్వహిస్తున్న పండితులు

ఆదోని అర్బన్: పట్టణంలోని శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ నిర్వాహకుడు గిరయ్యాచారుల ఆధ్వర్యంలో హోమ పూజలు, కలశ స్థాపన, గణపతిపూజ, నవగ్రహ పూజ, గణపతి హోమం, మూలమంత్ర హోమం తదితర పూజలు జరిగాయి. సోమవారం వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

మంత్రాలయం: మండలంలోని వి.తిమ్మాపురం గ్రామంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జై భీమ్ ఎమ్మార్పీఎస్ సభ్యులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అవార్డు గ్రహీత డాక్టర్ మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ జైభీమ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న మాదిగ, సర్పంచ్ వీరారెడ్డి, తలమా ఖాద్రి, కిబులు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. 50 మంది రక్తదానం చేశారు.

సన్మానం



అశోక్‌ఆనంద్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

ఆదోనిఅర్బన్: ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఆదోని పట్టణానికి చెందిన అశోక్‌ఆనంద్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గుంటూరులో కొత్త కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన్ను పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.


జార్జ్‌రెడ్డికి నివాళి



జార్జ్‌రెడ్డి, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదోని సెంట్రల్: ప్రగతిశీల ఉద్యమకర్త కామ్రేడ్ జార్జ్‌రెడ్డి వర్ధంతి, బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పీడీఎస్‌యూ నాయకులు ఆదివారం నివాళులర్పించారు. ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అఖండ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడు జార్జ్‌రెడ్డి అన్నారు. ఆయన అడుగుజాడలో విద్యార్థుఉ నడవాలని కోరారు. బీఆర్ అంబేడ్కర్ సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మల్లికార్జున, రసూల్, మహేష్, సునిల్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామికి షష్టి పూజలు



శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో షష్ఠిని పురస్కరించుకుని ఆదివారం ఆలయ అధికారులు, అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

గడ్డివామి దగ్ధం

కల్లూరు : మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి పశువుల కోసం గడ్డివామి వేసుకున్నాడు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని వామి పూర్తిగా కాలిపోయింది. విషయం తెలిసిన వెంటనే కర్నూలు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు.

జగన్‌పై హత్యాయత్నం అమానుషం

- వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే దాడులు
- జూన్ 4న కూటమి గల్లంతు కావడం ఖాయం
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ప్రదీప్ రెడ్డి

మంత్రాలయం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై దాడి అమానుషమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే దాడి చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపును ఆపడం ఎవరితరం కాదన్నారు. 2018లో విశాఖ ఎయిర్‌పోర్టులో జగన్‌మోహన్ రెడ్డిపై శీను అనే వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపరిస్తే దానిని కోడి కత్తి డ్రామా అని టీడీపీ హేళన చేసిందని మండిపడ్డారు. తాజాగా విజయవాడ నడిబొడ్డున బస్సు యాత్రలో ప్రజాదరణ చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ముందస్తు ప్రణాళిక ప్రకారం రాయితో దాడి చేసి గాయపరిచారన్నారు. గాయమైనా ప్రథమ చికిత్స చేయించుకుని యాత్ర కొనసాగించారన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పరిపాలించిన చంద్రబాబు ఓ ముఖ్యమంత్రి పై దాడి జరిగితే సానుభూతి తెలుపకపోగా హేళన చేయడం దారుణమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సీఎం జగన్‌కు సానుభూతి తెలిపి త్వరగా కోలుకోవాలన్నారు. చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధైర్యంగా ఎదుర్కొంటుందని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భీమా రెడ్డి, మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, నాయకులు శివన్న, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, రాఘవేంద్రచారి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై. ప్రదీప్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆదివారం ఎమ్మెల్యే స్వగ్రామం రాంపురంలో వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన జెట్టి నరసింహులు, పద్మనాభం, వీరేష్, చిన్న వీరేష్, నరసయ్య, చిన్నా రెడ్డి, వీరన్న, తాయన్న, రామిరెడ్డి, నరసింహులు, సుధాకర్, హనుమంతు, బొబ్బిలి, ఉసేని, రంగన్నతో పాటు 30 కుటుంబాలు చేరాయి. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకోబ, రోగప్ప, రవిరెడ్డి, బొజ్జప్ప, శ్రీనివాసులు, నారాయణ, నాగేష్, నర్సిరెడ్డి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రోద్బలంతోనే జగన్‌పై దాడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని టౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రోద్బలంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై దాడి జరిగిందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్‌తో కలిసి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. చంద్రబాబు టీడీపీ కార్యకర్తలు, నాయకులను రెచ్చగొట్టి దాడికి పురమాయించాడన్నారు. దాడిపై ఆ పార్టీ వ్యగ్యంగా ట్విట్టర్‌లో కామెంట్ చేయడం దారుణమన్నారు. గతంలో అలిపిరిలో చంద్రబాబుపై బాంబు దాడి జరిగితే మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆయనకు మద్దతుగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్ పక్కా పథకం ప్రకారమే దాడులు చేయించారని విమర్శించారు. జగనన్న వెంట ప్రజలు ఉన్నారని, ప్రజాసంకల్పం ముందు ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు పని చేయవన్నారు. ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను ప్రజలు చిత్తుగా ఓడించి తరిమికొడతారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి 'మేమంతా సిద్ధం' సభలకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. హత్యా రాజకీయాలు చంద్రబాబునాయుడికే చెల్లు అన్నారు. ఆదోని నియోజకవర్గంలో మర్రిగౌడ్, పత్తికొండలో చెరుకులపాడు నారాయణరెడ్డిని హత్య చేయించడంలో చంద్రబాబునాయుడి పాత్ర ఉందని తెలిపారు. ఆయనతో నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ రామలింగేశ్వరయాదవ్, మల్లి ఉన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు రాధాప్రియదర్శిని

పిరికిపందల చర్య

కౌతాళం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడి పిరికి పందల చర్య అని కౌతాళం జెడ్పీటీసీ సభ్యురాలు రాధా ప్రియదర్శిని, ఎంపీపీ అమరేష్, పార్టీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి అన్నారు. హాల్విలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కూటమికి ఓటమి తప్పదన్న భయంతోనే దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. కార్యకర్తలందరూ సంయమనం పాటించాలన్నారు. ప్రజలు, దేవుని ఆశీస్సులతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిన్న దెబ్బతో క్షేమంగా బయటపడ్డారని తెలిపారు. ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కోఆప్షన్ మెంబర్ మహబుబ్ సాబ్, సర్పంచ్ క్రాంతి, నాయకులు బసవధని, చెన్నప్పధని, శివరాం, అనిల్‌కుమార్, నాగభూషణ్‌గౌడ్, అబ్దుల్‌సమద్, మరేగౌడ్, వడ్డెరాము, ఉరుకుంద ఈరన్నస్వామి, వెంకోబ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కౌతాళం: పేదల సంక్షేమమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే లక్ష్యమని.. వారి ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు అమలు చేశారని జెడ్పీటీసీ సభ్యురాలు రాధాప్రియదర్శిని, ఎంపీపీ అమరేష్, గిరిజమ్మ అన్నారు. ఆదివారం కౌతాళం మండలంలోని హాల్వి, మరళి, గుడికంబాలి, వల్లూరులో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుమార్తె ప్రియాంకరెడ్డి, అనూషమ్మ, ప్రహ్లాదాచారితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఇలానే కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు లబ్ధి పొందాయన్నారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కోఆప్షన్ మెంబర్ మహబుబ్ సాబ్, సర్పంచ్ క్రాంతి, నాయకులు దాట్ల సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డి, వడ్డెరాము, చెన్నప్పధని, బసవధని, అబ్దుల్ సమద్, వెంకోబ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రదీప్‌రెడ్డి

పెద్దకడబూరు: సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నౌలేకల్లు, మేకడోణ గ్రామాల్లో సర్పంచ్ గోరుకల్లు పల్లవితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, వై.బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు.

గెలిచే సత్తాలేకనే దొంగచాటు దాడులు

వై.ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. జగనన్న బస్సుయాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన నేతలు దొంగచాటు దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తారో.. ఎవరు ఇచ్చిన హామీలను అమలు చేసి మాటపై నిలబడుతారో ప్రజలకు తెలుసు అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, విజయేంద్రరెడ్డి, రఘురాముడు, గజేంద్రరెడ్డి, శివారెడ్డి, రాజేశేఖర్‌రెడ్డి, పూజారి ఈరన్న పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

మహానంది: పెళ్లైన తొమ్మిది నెలలకే అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని గాజులపల్లెకు చెందిన వరలక్ష్మి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బాధితురాలి భర్త బేతంచర్లకు చెందిన అజయ్‌కుమార్‌పై 498ఏ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్‌ఐ తిమ్మయ్య

నందవరం: అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తిమ్మయ్య తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ మాట్లాడుతూ.. నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె పోలీస్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. నందవరం మండలం గురజాల గ్రామానికి చెందిన బెస్త నాగరాజు అలియాస్ రాజు అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడి నుంచి కర్ణాటక మద్యం 288 జాన్స్ ఒరిజినల్ చాయిస్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు నేడే ఆఖరు



సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ

ఆదోని రూరల్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సోమవారం(నేడు) ఆఖరు తేదీ అని.. ఎన్నికల విధుల్లో 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారం-12డీ, ఫారం-12లను అందుబాటులో ఉంచామన్నారు. ఆదోని నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సీఆర్ శేషయ్యను నియమించామని తెలిపారు. నిత్యావసర సేవలు అందించే ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి పూజలు

కర్నూలు కల్చరల్: అయ్యప్ప స్వామి విషు మహోత్సవ పూజలు వైభవంగా జరిగాయి. ఆదివారం భాస్కర్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం, సప్తగిరి మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయాల్లో స్వామి వారికి పంచామృతాభిషేకం, సాయంత్రం పూలంకి సేవ, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు.

- ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో శ్రీ అయ్యప్ప స్వామి విషు మహోత్సవ పూజలు నిర్వహించారు. పడి పూజ, పూలంకి సేవలు విశేషంగా జరిగాయి. లలితా పీఠం గురుస్వాములచే నిర్వహించిన అయ్యప్ప భజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి సందేశమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

గూడూరు రూరల్: మండలంలోని కె.నాగలాపురం సుంకులా పరమేశ్వరీ దేవి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను సోమవారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాలయంలోని హుండీలను చైర్మన్ ఉమామహేశ్వరమ్మ, కమిటీ సభ్యులు, పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు సమక్షంలో తెరచి బ్యాంకు అధికారులతో కలిసి లెక్కిస్తామని పేర్కొన్నారు.



ఆదోనిలో ర్యాలీ



ఆదోనిలో భారీ ర్యాలీగా వెళ్తున్న యువత



నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



డీఎస్పీ శివనారాయణస్వామి

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

- ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



:ఆదోని: నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ, అధికారులు,



మంత్రాలయం: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



ఆదోని పట్టణంలో యువకుల కేరింత



నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

ఆదోని రూరల్: బడుగుల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలను స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదరికం, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుసూర్య, డీటీ వినీత్ పాల్గొన్నారు. అలాగే ఆదోని ఎంఎం కాలనీలో వార్డు కౌన్సిలర్ చిన్న, వైఎస్సార్‌సీపీ నేత కల్లుపోతుల సురేష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

మంత్రాలయం: అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వారికి ప్రజా ప్రతినిధులుగా అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, పార్టీ నాయకులు భీమా రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మల్లికార్జున, రాఘవేంద్ర, రాఘవేంద్రాచారి పాల్గొన్నారు.

ఆదోనిలో ర్యాలీ

ఆదోని అర్బన్: జై భీమ్ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కళాశాల నుంచి భీమాస్ సర్కిల్, నిర్మల్ టాకీస్ రోడ్, కోట్ల కూడలి మీదుగా పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

- **ఆదోని టౌన్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించిన మహోన్నతమైన నేత అంబేడ్కర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆశయాలను సాధిస్తున్నారన్నారు. పేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాక్షసులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు జగనన్నపై హత్యాయత్నానికి పాల్పడ్డాయన్నారు. నాయకులు మల్లిక, శుభలత, లక్ష్మి, గంగాధర్, సిద్ధమల్లికార్జున, గోవిందు, ప్రసాద్, సురేష్, ఈరన్న, రామకృష్ణ, బాబు, సుధాకర్, తిక్కన్న, ఉచ్చీరప్ప, తాయప్ప, దానం, రంగనాథ్, యల్లప్ప, వేణు, జహీర్ పాల్గొన్నారు.
- **కోసిగి:** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకుందామని సర్పంచ్ అయ్యమ్మ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక నడిమిపాలెం ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రసాద్, ఎస్‌ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.
- **కౌతాళం:** స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వివిధ దళిత సంఘాల నేతలు నివాళులర్పించారు. ప్రతిభ హైస్కూల్, కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్, జైభీమ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జయమ్మ, సర్పంచ్ పాల్‌దినకర్, కౌతాళం మాజీ సర్పంచ్ అవతారం, ప్రహ్లాదాచారి, గిరిజమ్మ, సుబ్బారాజు పాల్గొన్నారు.
- **పెద్దకడబూరు:** విశ్వ వైతాళికుడు బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి, ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యువరాజు అన్నారు. అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పురుషోత్తంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, విజయేంద్రరెడ్డి పాల్గొన్నారు.



కోసిగి: నివాళులర్పిస్తున్న సర్పంచ్ అయ్యమ్మ



కౌతాళంలో మాట్లాడుతున్న గిరిజమ్మ, నాయకులు



పెద్దకడబూరు: నివాళులర్పిస్తున్న ప్రదీప్‌రెడ్డి